GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in


# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 320 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 29.05.2025 | పేజీలు : 3



## టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

- మహానాడులో ప్రమాణ స్వీకారం

**టి మీడియా, మే 28, కడప :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మహానాడు వేదికగా పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల ప్రకటించారు. అనంతరం చంద్రబాబు అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీనేతలు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. 1995లో మొదటి సారిగా చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టారు. గత 30 ఏళ్లుగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టీడీపీలో ప్రతి రెండేళ్ల కోసారి అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది.



### రాష్ట్ర పునర్నిర్మాణంలో...

# విద్యార్థులు భాగస్వాములు కావాలి

### సీఎం రేవంత్ రెడ్డి





**టి మీడియా,మే 28, హైద్రాబాద్ బ్యూరో:**

జీవితంలో తొలి మెట్టు ఎక్కబోతున్న విద్యార్థినీ విద్యార్థులంతా కష్టపడి చదువుకుని భవిష్యత్తులో మరింతగా రాణించి రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. చదువుకోవడం ద్వారా కుటుంబానికే కాకుండా, సొంత ఊరికి, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తేవొచ్చనిఉద్బోదించారు.బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ ఆధ్వర్యంలోని ఎస్సీ గురుకులాల నుంచి ఐఐటీ, ఎన్ఐటీల్లాంటి ప్రఖ్యాత సంస్థల ప్రవేశాలతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 10 వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు అవార్డుల బహూకరణ, ఉత్తమ ఫలితాలు సాధించిన గురుకులాలకు ప్రోత్సాహకాలు అందించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారితో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి గారు ముందుగా ప్రాంగణంలో విద్యార్థుల చిత్రకళా గ్యాలరీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అసమానతలు తొలగించి సమసమాజం నిర్మించాలన్న ఆనాటి పోరాటయోధుల స్ఫూర్తితో ప్రభుత్వం పనిచేస్తోంది. గురుకులాల్లో చదువుకుంటున్న మా పిల్లలు రేపటి రోజున ఉన్నత శిఖరాలను అధిరోహించి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని కాంక్షిస్తున్నా. తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప రెడ్డిపేరునుతెలుగు యూనివర్సిటీకి, మహిళా విద్యాలయానికి చాకలి ఐలమ్మ గారి పేరును, ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పేరును.. ఇలా ఎందరో త్యాగమూర్తుల స్ఫూర్తితోనే సమసమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం పనిచేస్తోంది. జవహర్ లాల్ నెహ్రూ గారి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగిస్తున్నాం.ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారు. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువు చాలా ముఖ్యం. చదువులో మరో మెట్టు ఎక్కబోతున్న విద్యార్థుల ముందు రకరకాల రంగుల ప్రపంచం ఆకర్షణీయంగా ఉంటుంది. ఊహాగానాల్లో తిరగకుండా జీవితంలో 25 సంవత్సరాలు వచ్చే వరకు కష్టపడి చదువుకుంటే ఈ సమాజంలో గౌరవంగా బతకడానికి, భవిష్యత్తులో రాణించడానికి వీలవుతుంది. దారితప్పితే తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి వస్తుంది. చదువుకుంటే గ్రామం నుంచి రాష్ట్రం వరకు గర్వంగా బతికేలా చేస్తుంది.వందేళ్ల చరిత్రలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తొలిసారి దళితుడినివీసీగా నియమించాం. కోవలోనే సార్వత్రిక విశ్వవిద్యాలయానికి, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీకి, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్‌గా, విద్యా కమిషన్ చైర్మన్‌గా, రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా, రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా గతంలో ఎప్పుడూ లేని విధంగా దళిత బిడ్డలు ఈ పదవులు చేపట్టారంటే వారికి కేవలం కులంతోనే అవకాశాలు రాలేదు. వారు ఉన్నత స్థాయిలో చదువుకుంటే వచ్చాయి.దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు ఆత్మన్యూనతా భావాన్ని వీడాలి. ఆ లక్ష్యంతోనే రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడున్న గురుకుల పిల్లల్లో ప్రతిభ ఉంది. ఆత్మవిశ్వాసం ఉంది. భవిష్యత్తులో కచ్చితంగా రాణించగలుగుతారన్న నమ్మకం నాకుంది. కుటుంబానికే కాకుండా గ్రామానికి, దేశానికిపేరు ప్రతిష్టలు తీసుకొస్తారు.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉన్నదని సంపూర్ణంగా విశ్వసించే వాడిని. కష్టపడి చదివితే రాణిస్తారు. మీరు బాగుంటేనేరాష్ట్రంబాగుంటుంది. మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటున్నా. మీకెప్పుడూ తోడుగా ఉంటా. భవిష్యత్తులో రాణించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా అని ముఖ్యమంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గ, షబ్బీర్ అలీ , పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## తెలంగాణపై ఉరుముతున్న వరుణుడు..

### భారీ నుంచి అతిభారీ వర్షాలు

టి మీడియా, మే 28, హైదరాబాద్:

తెలంగాణలో నైరుతి రుతుపవనాలు పూర్తిగా విస్తరించాయి. ఈ రోజు, రేపు, తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం రాత్రి సమయంలో తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో అక్కడక్కడ భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయన్నారు.బుధవారం రాత్రి సమయంలో తెలంగాణలోని నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షం గురువారం తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీం, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాలలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు వాతావరణ అధికారులు.



### తెలంగాణలోని 5 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..

గురువారం తెలంగాణలోని నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురుస్తాయి. అలాగే మరో 15 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ. అటు గురువారంలో అన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వీచే అవకాశం ఉందంది.

## కేసీఆర్‌తో హరీశ్‌రావు మరోసారి భేటీ

### కాళేశ్వరం నోటీసుల పైనే ప్రధానంగా చర్చ



**టి మీడియా, మే 28, హైదరాబాద్ :**

కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్ రావు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. కాళేశ్వరం ఆనకట్టల సంబంధిత అంశాలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కేసీఆర్?తో పాటు హరీశ్ రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేసింది. జూన్ 5న తేదీన కేసీఆర్, 6వ తేదీన ఈటల రాజేందర్, 9వ తేదీన హరీశ్ రావు కమిషన్ ముందు హాజరుకావాల్సి ఉంది.నోటీసుల నేపథ్యంలో కేసీఆర్ ఇప్పటికే న్యాయనిపుణులు, విశ్రాంత ఇంజినీర్లతో సంప్రదింపులు జరుపుతున్నారు. హరీశ్ రావు కూడా ఇప్పటికే రెండు మార్లు కేసీఆర్‌తో సమావేశమయ్యారు. తాజాగా మరోమారు బుధవారం కేసీఆర్?తో ఆయన భేటీ అయ్యారు. నోటీసులు, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలు, విచారణ, క్రాస్ ఎగ్జామినేషన్ సందర్భంగా జస్టిస్ పీసీ ఘోష్ ప్రస్తావిస్తున్న అంశాలు, తదితరాల గురించి చర్చ జరిగే అవకాశం ఉంది.

# వరి మద్దతు ధర పెంచిన కేంద్రం

### క్వింటాల్ రూ.69 మేర పెంచుతూ కేబినెట్ నిర్ణయం

**టి మీడియా, మే 28, ఢిల్లీ బ్యూరో:**

రైతులకు శుభవార్త. 2025-26 మార్కెటింగ్? సీజన్ కోసం 14 కీలక ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను (ఎంఎస్?పీ) పెంచుతూ కేంద్ర కేబినెట్? నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా క్వింటాల్ వరి మద్దతు ధరను రూ.69 మేర పెంచింది. తాజా పెంపుతో క్వింటాల్ వరి మద్దతు ధర రూ.2,369కి చేరింది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులకు మరో బహుమతిని ప్రకటించింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరను పెంచారు. పంటల పెట్టుబడిపై కనీసం 50 శాతం లాభాలు ఉండేలా కనీస మద్దతు ధరను నిర్ణయించారు. వరికి క్వింటాకు రూ. 69 కనీస మద్దతు ధర పెంచారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లోని బద్వేల్-నెల్లూరు మధ్య నాలుగు లేన్ల హైవే నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బుధవారం(మే 28) జరిగిన మంత్రివర్గ సమావేశంలో, ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. కేబినెట్ సమావేశంలో మరో ఐదు ముఖ్యమైన నిర్ణయాలకు ఆమోదం లభించిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. వీటిలో



రైతులకు సంబంధించి మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. బద్వేల్-నెల్లూరు మధ్య నాలుగు లేన్ల హైవే నిర్మాణంతో నాలుగు ఇండస్ట్రియల్ కారిడార్లకు కనెక్టివిటీ పెరుగుతుందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. హైవే నిర్మాణానికి రూ. 3,653 కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. వార్ధా-బల్లార్షా రైల్వే మార్గాన్ని నాలుగు లేన్లుగా విస్తరించబోతున్నట్లు పేర్కొన్నారు.2025-26 మార్కెటింగ్ సీజన్ కోసం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంపుదలకు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపిందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. 2025-26 మార్కెటింగ్ సీజన్ కోసం ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరను ప్రభుత్వం పెంచిందని, తద్వారా ఉత్పత్తిదారులకు వారి ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలు లభించేలా చూడవచ్చని ఆయన అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే అత్యధికంగా %మీ్రా% పెరుగుదల నైజర్ సీడ్ (క్వింటాకు రూ. 820), ఆ తరువాత రాగి (క్వింటాకు రూ. 596), పత్తి (క్వింటాకు రూ. 589), నువ్వులు (క్వింటాకు రూ. 579) ఉన్నాయి.2025-26 మార్కెటింగ్ సీజన్‌కు ఖరీఫ్ పంటలకు ఎం ఎస్ పి పెరుగుదల 2018-19 కేంద్ర బడ్జెట్ ప్రకటనకు అనుగుణంగా ఉందని, ఇది అఖిల భారత సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీసం 1.5 రెట్లు మద్దతు ధరని నిర్ణయించినట్లు ఆయన అన్నారు. రైతులు తమ ఉత్పత్తి వ్యయం కంటే ఆశించే మార్జిన్ చిరు ధాన్యాలు (63%), తరువాత మొక్కజొన్న (59%), కంది (59%), మినుములు (53%) విషయంలో అత్యధికంగా ఉంటుందని కేంద్ర మంత్రి అన్నారు. మిగిలిన పంటలకు, రైతులకు వారి ఉత్పత్తి వ్యయంపై 50% లాభం ఉంటుందని ఆయన అన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి సవరించిన వడ్డీ సబ్సిడీ పథకం కింద వడ్డీ సబ్సిడీ భాగాన్ని కొనసాగించడానికి ఆమోదం లభించిందని, అవసరమైన నిధుల ఏర్పాటుకు ఆమోదం లభించిందని మంత్రి తెలిపారు. మిస్ అనేది కేంద్ర రంగ పథకం, ఇది కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రైతులకు సరసమైన వడ్డీ రేట్లకు స్వల్పకాలిక రుణాల లభ్యతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కింద, రైతులు కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా 7% రాయితీ వడ్డీ రేటుతో రూ. 3 లక్షల వరకు స్వల్పకాలిక రుణాలను పొందుతారు. అర్హత కలిగిన రుణ సంస్థలు 1.5% వడ్డీ సబ్సిడీని అందిస్తాయి. అదనంగా, సకాలంలో రుణం తిరిగి చెల్లించే రైతులు ప్రాంప్ట్ రీపేమెంట్ ఇన్సెంటివ్ గా 3% వరకు ప్రోత్సాహకానికి అర్హులు, దీని వలన %ఖజజ% రుణంపై వారి వడ్డీ రేటు 4% కి చేరుకుంటుంది. దేశంలో 7.75 కోట్లకు పైగా %ఖజజ% ఖాతాలు ఉన్నాయి. వ్యవసాయానికి సంస్థాగత రుణ ప్రవాహాన్ని కొనసాగించడానికి ఈ మద్దతును కొనసాగించడం చాలా కీలకం. ఇది ఉత్పాదకతను పెంచడానికి, చిన్న-సన్నకారు రైతులకు ఆర్థిక చేరికను నిర్ధారించడానికి చాలా ముఖ్యమైనది.


**రహదారులకు ఆమోదం**

కేంద్ర కేబినెట్ సమావేశంలో అనేక రహదారులకు

మిగతా 3లో..

# మేసేజ్ పెట్టిందని రిప్లై ఇచ్చాడు

- **యువతే లక్ష్యంగా రెచ్చిపోతున్న ముఠాలు**



**టి మీడియా, మే 28, హైదరాబాద్ బ్యూరో :**

'ప్రేమెంతో విలువ అయినదీ అందరికీ దొరకలేనిది' అన్నాడో కవి! కానీ ఖాతాలో నగదు ఉండి సోషల్ మీడియాలో అకౌంట్? ఉంటే చాలు. మాటలతో మత్తెక్కించే ప్రేయసి 'హాయ్! హనీ' అని విష్ చేస్తుంది. నువ్వు లేనిదే నేను క్షణమైనా ఉండలేననే ప్రియుడూ పుట్టుకొస్తాడు. గంటలపాటు జరిగే చాటింగ్‌లు. మత్తెక్కించే టాకింగ్‌లు. మైమరిపించే కాలింగ్‌లతో ప్రపంచాన్నే మరిచి పోయేలా చేస్తారు. చివరికి నట్టేట ముంచి ఉడాయిస్తారు. మాటలతో మాయచేసి రూ. 10లక్షలు కాజేసి : "మీరు ఒంటరిగా ఉన్నారా. బోరింగ్‌గా ఫీలవుతున్నారా. నేను కూడా ఖాళీగానే ఉన్నాను. కొంతసేపు మాట్లాడొచ్చా ప్లీజ్' అంటూ ఓ యువతి కోరుతున్నట్టుగా ఓ యువకుడికి ఫేస్‌బుక్‌లో ఓ మెసేజ్. అంతే మంచీ చెడూ ఆలోచించకుండా ఆ డేటింగ్ యాప్‌ను వెంటనే డౌన్‌లోడ్ చేసి ఆమెతో చాటింగ్?ను మొదలుపెట్టాడు రమణ అనే యువకుడు. పగలు, రాత్రి అనే తేడా లేదు. అదే పనిగా ఆమెతో గంటలతరబడి చాటింగ్. మరోవైపు అప్పుడప్పుడూ వీడియో కాల్స్. కబుర్లతో మొదలు పర్సనల్? డిటైల్స్?ను పంచుకునే స్థాయికి చనువు. ఇదిలా ఉండగా ఉన్నట్టుండి ఓరోజు 'మా నాన్నకు యాక్సిడెంట్ అయ్యింది. నువ్వేమన్నా సాయం చేయగలవా' ప్లీజ్ అంటూ ఆమె నుంచి ఫోన్ కాల్. ప్రాపర్టీ పత్రాలను తాకట్టుపెట్టి కొంత, ఫ్రెండ్స్? నుంచి అప్పు చేసి మరికొంత ఇలా విడతల వారీగా రూ. 10 లక్షలు ఆమె చెప్పిన బ్యాంకు అకౌంట్లో జమచేశాడు. ఆ తర్వాత ఆమె నుంచి ఎలాంటి స్పందన లేదు. చివరికి మోసపోయినట్టుగా గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయగా అది వలపు వలని(హనీ ట్రాప్?) తేలింది

## అడ్డ దారుల్లో డబ్బు సంపాదనకు

హైదరాబాద్ ప్రగతినగర్‌కు చెందిన నాగతేజ (23) అనే యువకుడు బీటెక్ మధ్యలో ఆపేశాడు. చెడు వ్యసనాలకు అలవాటుపడ్డాడు. అడ్డదారుల్లో డబ్బు సంపాదించేందుకు సిద్ధపడ్డాడు. విజయవాడకు చెందిన ఓ యువతికి డేటింగ్ యాప్‌లో మారుపేరుతో(వేరొక పేరు) పరిచయమయ్యాడు. తానో పెద్ద బిజినెస్?మెన్?ను అని ఆ యువతిని నమ్మించాడు. ఈ ఏడాది ఏప్రిల్‌లో విజయవాడలోని ఓ హోటల్‌కు ఆమెను పిలిపించుకొన్నాడు. ఏకాంతంగా ఉన్న సమయంలో ఆమె కాళ్లుచేతులను కట్టేసి 20 గ్రాముల గోల్డ్, కొంత నగదును తీసుకొని అక్కడి నుంచి ఉడాయించాడు. కేసు విచారణలో నిందితుడు గతంలోనూ ఇలాగే మరికొందరిని మోసగించినట్లుగా పోలీసులు గుర్తించారు.

## వీటిదే హవా

దేశంలో గ్యాబ్లింగ్, పందెం యాప్‌ల తర్వాత డేటింగ్ యాప్‌ల ద్వారా ఎక్కువ మోసాలు జరుగుతున్నట్లుగా సమాచారం. కొంతమంది ముఠాలుగా ఏర్పడి వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్నారు. కొన్ని యాప్‌లకైతే ఓ మార్కెటింగ్ ఏకంగా ఓ మార్కెటింగ్ టీమ్?నే ఉంది. ఉద్దేశపూర్వకంగా కొందరు యువతులను యాప్‌లలో రిజిస్టర్ చేయించి వారితో మోసాలను చేయిస్తున్నారు. నిమిషం పాటు మాట్లాడితే రూ. 8 నుంచి రూ. 9 అని ఆఫర్ ఇస్తారు. నచ్చినవాళ్లతో మాట్లాడిస్తుంటారు. ముందుగా చాటింగ్‌తో మొదలుపెడతారు. అలా క్రమక్రమంగా వాయిస్ కాల్స్, వీడియో కాల్స్ వరకూ ఆ పరిచయం వెళుతుంది.



# నిరంకుశత్వాన్ని ప్రశ్నించిన ధైర్యశాలి

- **నివాళులర్పించిన టియుడబ్ల్యూజే**

**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో :**

సురవరం ప్రతాప రెడ్డి జీవితం జర్నలిస్ట్ లకు దిక్సూచి లాంటిదని టియుడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి జయంతిని పురస్కరించుకొని టియుడబ్ల్యూజే (ఐజెయూ ) వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. మాధవరావు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఐజేయూ నాయకులు కొంతం ప్రశాంత్, శ్రీనివాస్ రావు ,డి.మాధవరావు బి.రాజు,బి. విజయ్ లు మాట్లాడుతూగోలకొండ పత్రికను స్థాపించి నిజాం నిరంకుశత్వాన్ని ప్రజలకు తెలియ జేసిన ధైర్యశాలి, కలం వీరుడు సురవరం అని కొనియాడారు. సురవరం జీవితాన్ని జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో (టియుడబ్ల్యూజే(ఐజేయు) పట్టణ ప్రధాన కార్యదర్శి మన్యం, నర్సింహా రాజు, అరుణ్ రాజ్,దాచ హరీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**టీ మీడియా,మే 28,గోదావరిఖని :**



రామగుండంలోని తబితా ఆశ్రమం లో బుధవారంఎన్టీఆర్ అభిమాని,తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 102 వ జయంతి ని పిల్లల మధ్య కేక్ కటింగ్,పండ్ల పంపిణి చేస్తు జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాని కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ...సమాజమే దేవాలయం-పేద ప్రజలే దేవుళ్ళు అని నినదించిన పేద ప్రజల పక్షపాతి,ఆకాశంలో సగభాగమైన ఆడవాళ్ళకఆస్తిలో కూడ సగభాగం అని చెప్పినసామాజిక విప్లవ నాయకుడు,కళ కాసుల కోసం కాదు,ప్రజల కోసంఅంటు చాటిన ప్రజా కాళారుడు,బడుగు బలహీన,హరిజన,గిరిజన,మైనారిటి వర్గాలకు అన్నింట అభివృద్ధిని,సంక్షేమం ను అందిచాలని ఆశించినడుం బిగించిసాధన చేసిన అభినవ అంబేద్కరుడు మన నందమూరి తారక రాముడు,అందుకె అసాధ్యుడు,అమరుడు ఎన్టీఆర్ అభిమాని గా ప్రజల పక్షాన నిరంతరం సామాజిక సేవ కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు జనగామ తిరుపతి మాట్లాడుతూ... ఎన్టీఆర్ సామాజిక దృక్పధం,నిజాయితీ, క్రమశిక్షణ సేవానీరతి ఇప్పటి తరాలకు తెలపల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లా సిరికొండ కోటి,ఎస్.కె బాబూమియా, రోహిత్,తదితరులు పాల్గొన్నారు.



# భగీరథ విగ్రహ ఆవిష్కరణ

**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని తొమ్మిదో వార్డ్ మరి కుంట లో శుక్రవారం రోజు భగీరథుని విగ్రహావిష్కరణలో ప్రతి ఒక్క సాగర బంధువులు పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు మోడల తిరుపతయ్య సాగర్ తెలిపారు. జిల్లా నుంచి కాకుండా రాష్ట్రంలో సగర రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గౌరిక సత్యం సాగర్, వనపర్తి స్థానిక ఎమ్మెల్యే మేగా రెడ్డి , రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి , మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , తదితల ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్క సాగర బంధువులు మహిళా నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, యూత్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భగీరథ మహర్షి కటోరమైనటువంటి తపస్సు చేసి దివి నుంచి భూమికి గంగను తీసుకొచ్చే ప్రయత్నం చేయడం జరిగింది. ఆ సందర్భంగా గంగామాత ప్రత్యక్షమై దివి నుంచి భువికి నేను నేరుగా వస్తే భూమండలం అల్లకల్లోలం అయితదని గంగా మాత భగీరథ మహర్షికి తెలపడం జరిగింది శివుడికి తపస్సు చేస్తే శివుని తలపై నేను గంగగా వాలి భూమి పైకి వస్తానని గంగామాత తెలపడం జరిగినది శ్రీ భగీరథుడు మళ్లీ శివుడికి ప్రత్యక్షం కావడం కోసం ఒంటి కాలుపై తపస్సు చేసి కటోరమైనటువంటి దీక్ష చేపడతాడు అప్పుడు శివుడు ప్రత్యక్షమై ఆ గంగను తన జటాజూటం పైకి తీసుకుని ఆ యొక్క నీరును సగరుల పైన పారిస్తానని భగీరథుని తపస్సుమిచ్చి చెప్పడం జరిగింది అప్పుడు గంగా మాత దివి నుంచి భువికి నీరుగా మారి రావడం జరుగుతుంది శివుడు ఆ గంగను తన శిరస్సుపై తీసుకొని అక్కడి నుంచి సగర వంశస్తులపై పారించడం జరుగుతది తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్,వనపర్తి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సగర, వనపర్తి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చీర్ల జనార్ధన్ సగర, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజు సాగర్, గొబ్బూరి చంద్రాయుడు సగర ఛీర్ల నాగేంద్రం సగర, టౌన్ యూత్ అధ్యక్షులు చీర్ల మహేష్ సాగర్, మర్రికుంట ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు సగర కోశాధికారి మో డల శివసాగర్ ఉపాధ్యక్షులు యాదగిరి సాగర్ పట్టణ మాజీ అధ్యక్షులు చీర్ల పెదనాగులు సగర,అధ్యక్షులు చీర్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు, గౌరవ అధ్యక్షులు చీర్ల నాగేంద్రం, కోశాధికారి మోడల్ శివ, ఉపాధ్యక్షులు మోడల్ యాదగిరి,చీర్లనాగ స్వామి, చీర్ల శ్రీనివాసులు, చీర్ల అయ్యన్న, చీర్ల సత్యం, చీర్ల నాగరాజు, మహేష్, గుంటి సుధాకర్, గుంటి మహేష్, రాజు,ఛీర్ల శాంతన్న సగర, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో వరంగల్ రైల్వే స్టేషన్

**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో :**



పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరావాలని కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు మాదిగ అధ్యక్షతన నిర్వహించి మాట్లాడుతూ భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకడానికి మంగపేట మండలం నుండి ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని అదే రోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. అనుబంధ సంఘాల నాయకులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, మేధావులు, అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు స్వామి, మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎం ఎస్ పి), వనపర్తి జిల్లా కన్వీనర్ ఆర్. రమేష్, ఎం ఎస్ ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ కొమ్ము చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రంజిత్, చిన్నంబావి మాజీ సర్పంచ్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బుచన్న, రాములు, పులేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం

- **మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

**టీ మీడియా, మే 28, వ నపర్తి బ్యూరో :**

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని రాష్ట్ర తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వనపర్తి పట్టణానికి బడిబాట ప్రచార జాత వచ్చింది. ఈసంధర్భంగా రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్ లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ తో పాటు తెలంగాణ పౌర స్పందన వేదిక కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని ,చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు - మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించ బడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఎస్. రవి ప్రసాద్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి జిల్లాకార్యదర్శులు హమీద్ ,శ్రీనివాస్ గౌడ్ తిమ్మప్ప, అరుణ ,అనసూయ రిటైర్ ఉద్యోగ సంఘం నాయకులు భద్రాశేనయ్య, రామన్ గౌడు, నారాయణ , గట్టయ్య భీమయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడిబాట ప్రచార యాత్రకు యుటిఎఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగత పలికారు.



# ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**టీ మీడియా, మే 28,ఎండపల్లి:**

టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు రాయించు సదశివా ఆధ్వర్యంలో బుధవారం రాజారాం పల్లి లొ దివంగత నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి మిఠాయిలు పంచి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు రాష్ట్ర ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ వ్యవస్థపకులు సముద్రాల రమేష్ గుప్తా మడప సత్యనారాయణ స్వామి రెడ్డి ముసుకు దేవేందర్ రెడ్డి సత్యనారాయణ రావు చంద్రశేఖర రావు కనకయ్య రాము కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.



# జనహృదయలలో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

**టీ మీడియా, మే 26,ఆత్మకూర్ :**

ఆత్మకూరు పట్టణంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఆయన అభిమానులు ఆత్మకూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనవిగ్రహానికిపూలమాలవేసి మిఠాయిలు పంచుకొని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్, తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డి అశోక్ రావు, ఆత్మకూరు మాజీ సర్పంచ్ కట్టెల బండి రాములు,బాలకృష్ణ ఫ్యాన్స్ ఎస్టిడి శ్రీనివాసులు, తిరుపతయ్య గౌడ్, లక్షన్న గౌడ్, జూరాల రవి, పినంచర్ల జగన్, కోట్ల వెంకటేష్, కట్టెల మండి రాజు, గుంటుపల్లి హనుమంతు, ఎనుముల రామన్న, మేస్త్రి వెంకటన్న, మాసన్న, మేస్త్రి శీను, పాల్గొన్నారు.



# తెలంగాణ వైతాళికుడు సురవరం

**పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు**

**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ గర్వించదగ్గ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక రేడియంట్ హై స్కూల్ లో సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో సురవరం 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ నిజాం పాలనను ధిక్కరిస్తూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం కోసం తన ధన మాన ప్రాణాలను ఫణంగా పెట్టిన మహనీయుడు సురవరం ప్రతాపరెడ్డి అని కొనియాడారు. తెలంగాణ ప్రాంత విముక్తి కోసం ఆనాటి ప్రజలను చైతన్య పరచడానికి గోల్కొండ పత్రికను స్థాపించి నిజాం రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని అందులో ధైర్యంగా ప్రచురించారని తెలిపారు. సంస్కృతా%శీ%ధ ఉర్దూ భాషలలో మంచి ప్రవేశమున్న సురవరం ఆంధ్రుల సాంఘిక చరిత్ర, గోల్కొండ కవుల సంచిక, హైందవ ధర్మవీరులు, హిందువుల పండుగలు మున్నగు రచనలు చేశారని గుర్తుచేశారు. న్యాయవాద వృత్తితో పాటు వనపర్తి మొట్టమొదటి ఎమ్మెల్యేగా సురవరం సేవలు మరువరానివని శంకర్ గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు కందూరు నారాయణ రెడ్డి, జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్,గంధం నాగరాజు, డి.రాములు, మద్దిలేటి,రమేష్,గోపి, కృష్ణవేణి, నికిత,నుశ్రత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ శ్రమ్ సెంటర్లో పేర్లు నమోదు చేసుకోవాలి

- **కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి. వేణుగోపాల్**

**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లాలో ఉన్న కొరియర్, హోమ్ సర్వీసెస్, ఫుడ్ డెలివరీ, ఏ.సి టెక్నీషియన్స్, డిజైనర్స్, వీడియో ఎడిటర్ వంటి విధులు నిర్వహించేవారు, ఇ.ఎస్.ఐ., పి.ఎఫ్ సౌకర్యము లేనివారు ఈ శ్రమ్ పోర్టల్ లో కామన్ సర్వీస్ సెంటర్ నందు ఉచితముగా నమోదు చేసుకోవాలని కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి. వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జొమాటో, స్విగ్గి వంటి సంస్థలలో పనిచేసే వారిని కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను వర్తింపజేస్తుందన్నారు. సందేహాలకు హెల్ప్ లైన్ నెంబర్ 14434 కు సంప్రదించాలని ఆయన సూచించారు.




# మావోయిస్టుల పేరుతో బెదిరింపు

- **లేఖ రాసిన నిందితులు దొరికారు**

**టి మీడియా, మే 28, హైదరాబాద్:**

తాము అద్దెకు ఉంటున్న ఇంటి యజమానినే మావోయిస్టుల లేఖ పేరుతో బెదిరించి డబ్బులు కాజేయాలని పథకం వేసిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను బాలానగర్? డీసీపీ నరేశ్? రెడ్డి వివరించారు. బాలానగర్? ఏసీపీ నరేశ్? రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుమారుడు రవీందర్ గౌడ్ ఇంట్లో ఏపీలోని గన్నవరంకు చెందిన యెర్రంశెట్టి రాజు అద్దెకు ఉంటున్నాడు. రవీందర్ గౌడ్ ఆర్థిక లావాదేవీలు తెలుసుకుని అతన్ని బెదిరిస్తే డబ్బులు వస్తాయని నిందితుడు భావించాడు. పథకం ప్రకారమే స్నేహితుడి సహాయంతో మావోయిస్టుల పేరుతో బెదిరించి డబ్బు దండుకోవాలని నిర్ణయించుకున్నారు. దీంతో బాధితుడికి మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ రాశాడు. రూ. 50లక్షలు ఇవ్వాలని లేఖ ద్వారా డిమాండ్ చేశాడు.

## కారుపై బెదిరింపు లేఖ ఉంచి :

ప్రధాన నిందితుడి స్నేహితుడైన కందురెల్లి రాజు ఎవరూ గుర్తించని విధంగా ముఖానికి మాస్కును ధరించి రవీందర్ గౌడ్ ఇంటి ముందున్న తులసి మొక్క ధ్వంసం చేశాడు. ఎరుపు రంగు టవల్?లో బెదిరింపు లేఖను ఇంటి వద్ద ఉన్న కారుపై ఉంచి పరారయ్యాడు. ఆ తర్వాత బాధితుడికి ఫోన్ చేసిన ఎర్రంశెట్టి రాజు బెదిరించాడు. నిందితుల పథకం ప్రకారమే అనుకున్నవన్నీ సజావుగా జరిగాయి. పోలీసుల దర్యాప్తు చేస్తున్న సంగతి నిందితులకు తెలవకపోవడంతో మళ్లీ తిరిగి బాధితుడి ఇంట్లో బాంబులు అమర్చి భయభ్రాంతులకు గురి చేయడానికి సిద్ధమయ్యారు. పోలీసులు రంగంలోకి దిగి విచారణ జరిపి నిందితులను అదుపులోకి తీసుకోవడంతో బండారం బయటపడింది13 నాటు బాంబులునం : నిందితులను గుర్తించేందుకు పోలీసులు దాదాపు 500కు పైగా సీసీ కెమెరాలను పరిశీలించి అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు ఎర్రంశెట్టి రాజు, కుందురెల్లి రాజు విజయనగరం వెల్లి అక్కడ నాటు బాంబులు కూడా కొనుగోలు చేసి తీసుకువచ్చారని విచారణలో బయటపడింది. ప్రధాన నిందితుడు ఎర్రంశెట్టి రాజు గన్నవరంలో చోరీలు చేసే వాడని ఇందుకు సంబంధించి అతని పై కేసులు నమోదయ్యాయని పోలీసులు గుర్తించారు. నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 13 నాటు బాంబులు, నాలుగు సెల్?ఫోన్లు, బెదిరింపు లేఖను స్వాధీనం చేసుకున్నారు.

# అమ్మో మిల్స్ కాలనీ

• అడుగు పెట్టేందుకు జంకుతున్న అధికారులు

**టి మీడియా, మే 28,వరంగల్ :**
కమిషనరేట్ పరిధిలో ఇప్పుడు ఆ పోలీస్ స్టేషన్ హాట్ టాపిక్‌గా మారింది. అక్కడ పోస్టింగ్ అంటే ఇన్స్‌పెక్టర్లు అమ్మో అంటున్నారు. ఆ ఠాణాలో మితిమీరిన స్వామి భక్తే.. ఎస్ హెచ్ ఓ ల కుర్చీకి ఎసరు పెడుతుందట..! అక్కడ కుర్చీలో కుదురుకునేలోపే ఏదో ఒక వివాదం వారిని చుట్టు ముట్టడం వెనక అసలు మతలబేంటి..? అసలు ఆ పోలీస్ స్టేషన్ ఎందుకు వివాదాస్పదంగా మారిందన్న ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.తెలంగాణలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ తర్వాత మరో అతిపెద్ద పోలీస్ కమిషనరేట్‌గా వరంగల్ పోలీస్ కమిషనర్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. వరంగల్ కమిషనరేట్ పరిధిలో అన్ని విభాగాలు కలిపి మొత్తం 71 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వీటిలో కొన్ని పోలీస్ స్టేషన్లకు ఇన్స్‌పెక్టర్ స్థాయి అధికారులు %హూఎఉ% లుగా బాధ్యతలు




నిర్వహిస్తుంటే, మరికొన్ని పోలీస్ స్టేషన్లకు సబ్ ఇన్స్‌పెక్టర్లు ఎస్ హెచ్ ఓ లుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.నేరాల నియంత్రణ, నేరస్తులను పట్టుకోవడంలో వరంగల్ పోలీసులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తెలంగాణ రాష్ట్రంలోనే ఎవర్ విక్టోరియాస్ గా ప్రత్యేక గుర్తింపు ఉంది ఓరుగల్లు పోలీసులకు. గతమెంతో ఘన చరిత్రలు కలిగిన వరంగల్ కమిషనరేట్ ను ఈ మధ్య వరుస వివాదాలు, అప్రతిష్టలు వెంటాడుతున్నాయి. స్తానిక ప్రజాప్రతినిధుల మెప్పు కోసం పోలీస్ అధికారులు ప్రదర్శిస్తున్న మితిమీరిన ఉత్సాహం కొత్త సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. ముఖ్యంగా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో పోస్టింగ్ నిర్వహించే ప్రతీ పోలీస్ అధికారి ఏదో ఒక వివాదంలో ఇరుక్కొని వాళ్ళ కుర్చీకి ఎసరు పెట్టుకుంటున్నారు. ఖాకీ డ్రెస్ పై చెరగని మచ్చ పడేలా చేస్తున్నారు.వరంగల్ నగరంలో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ అంటేనే ఇప్పుడు వివాదాలకు కేరాఫ్ గా మారింది. ఇక్కడ పోస్టింగ్ నిర్వహించే ప్రతి పోలీస్ అధికారి ఏదో ఒక వివాదంలో ఇరుక్కున్న వారే. సాధారణంగా ఏ పోలీస్ స్టేషన్ కైనా ఎస్ హెచ్ ఓ లు రెండేళ్లకు పైగా విధులు నిర్వహిస్తారు.

కానీ ఈ పోలీస్ స్టేషన్ లో మాత్రం రెండేళ్ల వ్యవధిలో నలుగురు ఇన్స్‌పెక్టర్లు మారారు. గత పదేళ్ల రికార్డు చూసినట్లయితే 11 మంది ఇన్స్‌పెక్టర్లకు ఇక్కడ స్థానచలనం కలిగింది.అయితే ఇక్కడ పోస్టింగ్ నిర్వహించే అధికారులు స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధుల వద్ద అతిగా స్వామి భక్తిని ప్రదర్శించడమే ఈ వివాదాలకు కారణమని, వాళ్ళ కుర్చీకి పెసర పడుతుందని స్థానికంగా చర్చ జరుగుతుంది. దీనికి తోడు పోలీస్ స్టేషన్ కు కూడా వాస్తు దోషం ఉందని డిపార్ట్‌మెంట్‌లో హాట్ హాట్ చర్చగా జరుగుతుంది. అంతేకాదు పోలీస్ స్టేషన్ కు పక్కనే సమాధులు ఉంటాయి.

ఒకప్పుడు సమాధులు ఉన్న ప్రాంతంలోనే పోలీస్ స్టేషన్ నిర్మించడం వల్ల ఇక్కడ పోస్టింగ్ నిర్వహించే వారిని ఏదో ఒక వివాదం వెంటాడుతుందని చర్చ జరుగుతుంది.తాజాగా వారం రోజుల క్రితం ఇదే పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వెంకటరత్నం సస్పెండ్ అవడంతో ఇప్పుడు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఇక్కడ పోస్టింగ్ అంటేనే ఇన్స్‌పెక్టర్లు అమ్మో అంటున్నారు. ఎవరైనా ధైర్యం చేసి వస్తే ఎప్పుడు ఏ రూపంలో వాళ్ల కుర్చీకి ఎసరు వస్తుందో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే వివాదాలు నిలయంగా మారిన మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో గతవారం రోజుల నుండి %హూఎఉ% కుర్చీ ఖాళీగానే ఉంది. ఒకరిద్దరు ఆ పోస్టింగ్ కోసం ధైర్యం చేస్తున్నా.. లోలోపల మాత్రం అమ్మో అనే భయంతోనే ఉన్నారట..! ఇక్కడ పనిచేసిన ప్రతి ఒక్కరు వాళ్ళ సర్వీస్ రికార్డులో చెరగని ఇంక్ పడేలా చేసుకున్నారు. ఇక రాబోయే పోలీస్ అధికారి ఎవరో..! వారిని ఏ వివాదం వెంటాడుతుందో వేచి చూడాలి.

---

# ఎన్టీఆర్ 102వ జయంతి



• నివాళుర్పించిన జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్ -

**టి మీడియా, మే 28, హైదరాబాద్ :**
టీడీపీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు హైదరాబాదులోని ఎన్టీఆర్ ఘాట్?లో ఘనంగా నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామున ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకున్న జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ లకు అభిమానులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ సమాధి వద్ద నివాళులర్పించి, పుష్పగుచ్ఛాలు పెట్టి వారి తాతను స్మరించుకున్నారు.ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రముఖుల రాక సందర్భంగా ఘాట్ వద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. నందమూరి కుటుంబసభ్యులతో పాటు ఎన్టీఆర్ ట్రస్ట్ ట్రస్టీ నారా భువనేశ్వరి, టీడీపీ నేతలు, అభిమానులు, రాజకీయ సినీ ప్రముఖులు, తదితరులు ఘాట్ వద్దకు చేరుకుని నివాళులు అర్పించారు.భక్తుల కోసం అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం : ఎన్టీఆర్ కుమారుడు రామకృష్ణ, సినీ దర్శకుడు వైవీఎస్ చౌదరి ఎన్టీఆర్ సమాధి వద్ద నివాళులర్పించి, యుగ పురుషుడును స్మరించుకున్నారు. ఎన్టీఆర్ కుమారునిగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాని రామకృష్ణ చెప్పారు. తెలుగు వారికి, మన రాష్ట్రానికి గుర్తింపు తెచ్చిందని నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎన్టీఆర్ అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో నిలిచారని పేర్కొన్నారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినది ఎన్టీరామారావుని గుర్తు చేశారు. స్వర్గీయ ఎన్టీ ఆర్ గురుంచి ఆయన అందించిన సేవలు గురించి ఎంత చెప్పుకున్నా ఈ జన్మసరిపోదని ఆయన కొనియాడారు. ప్రజలకోసం ఏ ఉద్దేశంతో అయితే పార్టీపెట్టారో వాటిను తూచా తప్పకుండా అమలు పరుస్తూ ఆయన ఆశయాలను సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు.

**అన్నా అనే పదానికి నిర్వచనం ఎన్టీఆర్**

చిన్ననాటినుంచి ఆయన సినిమాలు ఆయన ప్రజలకు అందించిన మంచిపనులు చూసి పెరిగానని సినీదర్శకుడు అన్న వీరాభిమాని వైవీఎస్ చౌదరి అన్నారు. పురాణపాత్రల్లో నటించి ప్రజల గుండెల్లో దేవుడిగా ఇప్పటికీ ఉన్నారంటే ఆయన ఖ్యాతి అజరామమని కొనియాడారు. అన్నా అనే పదానికి నిర్వచనం ఎన్టీఆర్ నాటినుంచే వచ్చిందని గుర్తు చేశారు.

---



## బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి

• రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో :**
బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలంగాణ పోరాటం, సామాజిక స్ఫూర్తి ప్రధాత సురవరం ప్రతాప రెడ్డి అని, అంత గొప్ప వ్యక్తి పేరు తెలుగు యూనివర్సిటీకి పెట్టడం హర్షనీయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.బుధవారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో సురవరం ప్రతాప రెడ్డి 129వ జయంతి సభకు చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి పేరు ఉమ్మడి రాష్ట్రంలోనే తెలుగు యూనివర్సిటీకి పెట్టాల్సిందని అభిప్రాయ పడ్డారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతటి గొప్ప వ్యక్తి పేరు తెలుగు యూనివర్సిటీకి పెట్టడం చరిత్రాత్మకం అని అన్నారు. కవి, రచయిత, ప్రముఖ సంపాదకులు, సామాజికవేత్త, ఎమ్మెల్యేగా ఇలా అనేక రంగాల్లో సురవరం ప్రతాపరెడ్డి చేసిన సేవలు అజరామరం అని చిన్నారెడ్డి పేర్కొన్నారు.సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అయిన సురవరం ప్రతాపరెడ్డి గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చిన్నారెడ్డి అన్నారు. ప్రస్తుతం గ్రంథాలయాలు ఈ స్థాయిలో ఉన్నాయంటే సురవరం శతాబ్దం క్రితం వేసిన పునాదే కారణం అని చిన్నారెడ్డి తెలిపారు. రెడ్డి హాస్టల్స్ నిర్వహించడమే కాకుండా ఇతర సామాజిక వర్గాల హాస్టల్స్ ఏర్పాటుకు తోడ్పాటును అందించిన మహనీయులు సురవరం అని, దళితులు, ఇతర వర్గాల అభ్యున్నతి కోసం సురవరం పాటు పడ్డారని చిన్నారెడ్డి వివరించారు.ఈ నేపథ్యంలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నూతన లోగో ను చిన్నారెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, తెలంగాణ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎల్లూరి శివారెడ్డి, తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెలుదండ నిత్యానంద రావు, అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మూర్తి, ప్రముఖ కవి, రచయిత సంగిశెట్టి శ్రీనివాస్, సురవరం ప్రతాపరెడ్డి కుమారులు సురవరం విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొని సురవరం ప్రతాపరెడ్డి గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డిని నిర్వాహకులు శాలువాతో సన్మానించారు.



## తెలంగాణ సాహితీ కిరీటం సురవరం

**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో :**
బహు భాషా కోవిదుడు గోల్కొండ కవుల సంచిక వ్యూహకర్త సురవరం ప్రతాప రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు . బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు వజ్రాల రమేష్ వనపర్తి జిల్లా కేంద్రంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్ఫూర్తిని రగిలించిన తేజోమూర్తి గోల్కొండ కవుల సంచిక ముద్రించి తెలంగాణ కవుల ఆత్మ గౌరవాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లిన యోధుడు పత్రికా సంపాదకుడు రచయిత కవి పరిశోధకుడు అనువాదకుడు స్వాతంత్ర సమరయోధుడు న్యాయవాది అనువాదకుడు సురవరం ప్రతాపరెడ్డి అన్నారు.



## పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తప్పవు

• జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,




**టీ మీడియా, మే 28,ఎండపల్లి:**
పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణాను నిరోధించడానికి జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా పోలీస్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఏర్పాటు చేస్తున్న చెక్‌పోస్టులలో నిరంతరం 24 గంటలు నిఘాలో ఉంటాయనీ, పోలీసు శాఖ తొ పాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది రోజు షిఫ్టుల వారీగా సమన్వయంతో పనిచేస్తారని పశువుల రవాణా అనేది నియమ నిబంధనల ప్రకారమే జరగాలని,అనుమతి పత్రాలు లేకుండా ఆవులను,దూడలను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పశువులను రవాణా చేసే ప్రతి వాహనంతో చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా ఉండాలనీ,ప్రతి ఒక్కరు తమ గుర్తింపు పత్రాలు లేకుండా రవాణాలో పాల్గొనరాదని. ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎవరైనా అనుమానాస్పదమైన పశువుల రవాణా చేసినట్టు అయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ సూచించారు. సోషల్ మీడియాలో విద్వేష పూరితమైన విషయాలు కాని అసభ్యకరమైన పోస్టులు పెడితే,వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మీడియా మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్టు ఎస్పీ పేర్కొన్నారు.కాగా ఎస్పీ అదేశాలమేరకు వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ రాజారాంపల్లిలో బారికేడ్ లతో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

---

## సన్న బియ్యం లబ్ది దారులకు షాకింగ్

### బోగస్ రేషన్ కార్డుల ఏరివేత

**టి మీడియా, మే 28, హైదరాబాద్ :**
రేషన్? దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం బోగస్? కార్డులు, అనర్హులపై ఫోకస్ పెట్టింది. జిల్లా అధికారులు రేషన్ డీలర్ల వారీగా జాబితాలో అనర్హుల గుర్తింపు ప్రక్రియ మొదలెట్టారు. అలాంటి వారి పేర్లు తొలగించడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండటంతో కొంతమంది లబ్ధిదారులు బియ్యం తీసుకెళ్లడానికి ఇష్టపడేవారు కాదు. ప్రతి పథకానికి రేషన్‌కార్డును



ప్రామాణికంగా తీసుకుంటుండటంతో తమ పేరుపై కార్డు ఉంటే చాలని భావించారు. ఇప్పుడు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నా కొందరు తీసుకెళ్లడం లేదని సర్కార్? గుర్తించింది. గత ఆరు నెలలుగా రేషన్ బియ్యం తీసుకోని వారి జాబితా తయారు చేయాలని ఆదేశించడంతో జిల్లా రెవెన్యూ, పౌర సరఫరాల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టారు. పెళ్లి చేసుకొని వెళ్లిన వారు, మరణించిన వారు, స్థానికంగా లేని వారిని గుర్తించి, ఏరివేత చేపడుతున్నారు.వచ్చే నెలలో మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని ఆదేశించడంతో బియ్యం పక్కదారి పట్టకూడదనే ఉద్దేశంతో రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. క్షేత్రస్థాయిలో సర్వే చేస్తూ లబ్ధిదారులు రేషన్‌కార్డులో ఉన్న చిరునామాలో ఉంటున్నారా అందులో ఎవరైనా మృతి చెందారా? వలస వెళ్లారా? అంటూ ఆరా తీస్తున్నారు. మరి కొందరికి రెండు చోట్ల పేర్లు ఉండటంతో అలాంటి వారి పేర్లు ఒకచోట తొలగిస్తున్నారు. వాటిని పరిగణనలోకి తీసుకొని జూన్‌లో మూడు మాసాలకు సరిపడా కోటాను విడుదల చేయనున్నారు.

## దొంగల ఆగడాలకు ఇక చెక్

• గుత్తి సమీపంలో ఫ్లైఓవర్ రైల్వే లైన్

**టి మీడియా, మే 28, హైదరాబాద్ :**
ఇటీవల రైళ్లలో వరుసగా చోటుచేసుకున్న దోపిడీ దొంగల ఆగడాలకు చెక్ పెట్టేందుకు రైల్వే అధికారులు చర్యలు ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం గుంతకల్లు డివిజన్ గుత్తి రైల్వే స్టేషన్ సమీపంలో 335 కోట్ల రూపాయలతో ఫ్లైఓవర్ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే భూసేకరణ ప్రక్రియను చేపట్టాలంటూ గుంతకల్లులోని గేజ్ కన్వర్షన్ ఇంజినీర్లకు రైల్వే బోర్డు



ఆదేశాలిచ్చింది.ఇప్పటికే బెంగళూరు, చెన్నై రైల్వే లైన్లను కలుపుతూ బైపాస్ లైన్ నిర్మించి గుత్తకోట రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. దీంతో ప్రస్తుతం ఈ స్టేషన్ గుండా రైళ్లతో పాటు గూడ్స్ రాకపోకలు ఎక్కువగా జరుగుతున్నాయి. అదే విధంగా డీజిల్ షెడ్డు, వ్యాగన్ల మరమ్మతుల విభాగం ఉండటంతో వ్యాగన్లు, ఇంజిన్ల సర్దుబాటు ఎక్కువగా ఉంటోంది. అయితే గుత్తిలో రైల్వే లైన్లు తక్కువగా ఉండటంతో రైళ్ల రాకపోకలకే కాకుండా గూడ్సుల రాకపోకలకు సైతం అంతరాయం ఏర్పడుతోంది. దీనికి తోడు గుత్తి రైల్వే స్టేషన్‌లో గూడ్స్ ఆగే సమయాల్లో రైళ్లను శివారులో ఆపుతుంటే దోపిడీ దొంగలు ప్రయాణికులను దోచుకుంటున్నారు. దీనికి ఇటీవల చోటుచేసుకున్న ఘటనలే నిదర్శనం.గుత్తి స్టేషన్‌లో ప్రస్తుతం 2 ప్లాట్‌ఫారాలు మాత్రమే ఉన్నాయి. ఇక్కడ గూడ్స్ ఆగి తిరిగి వెళ్లే వరకు రైళ్లను స్టేషన్‌లోకి అనుమతించడానికి అవకాశం లేకుండా పోతోంది. దీంతో గంటల తరబడి గుత్తి శివారులోనే రైళ్లను నిలపాల్సి వస్తోంది. ఈ క్రమంలో దొంగలు రైళ్లపై దాడులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అధిగమించేందుకు, సరకుల రవాణాను సైతం వేగవంతం చేసేందుకు ఫ్లైఓవర్ వంతెనను నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు.

**దోపిడీలకు కళ్లెం**

పెండేకల్లు బైపాస్ లైన్ నుంచి వచ్చే గూడ్స్ రైళ్లను గుత్తి స్టేషన్‌లోకి వచ్చే పని లేకుండా నేరుగా ఫ్లైఓవర్ లైన్‌లో వెళ్లే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎర్రగుడి గ్రామంలో కొత్తగా రైల్వే స్టేషన్‌ను సైతం ప్రారంభించనున్నారు. ఇక్కడి నుంచి గుత్తికోట రైల్వే స్టేషన్ వరకు ఫ్లైఓవర్ లైన్‌ను నిర్మిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పనులు పూర్తైతే గుత్తి రైల్వే స్టేషన్‌లో రైళ్ల రాకపోకలకు అవరోధం ఉండదని, ప్రయాణికుల భద్రత పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేస్తామని అధికారవర్గాలు తెలిపాయి.

---

## వరి మద్దతు ధర పెంచిన కేంద్రం

### క్వింటాల్ రూ.69 మేర పెంచుతూ కేబినెట్ నిర్ణయం

ఆమోదం లభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం ఓడరేవు వరకు 4 లైన్ల హైవేకు ఆమోదం తెలిపినట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు. దీనితో పాటు, బద్వేల్-నెల్లూరు వరకు కొత్త రహదారిని నిర్మిస్తారు. తర్లాం నుండి నాగ్దా రైల్వే వరకు 4 లైనింగ్‌లు చేయడానికి ఆమోదం లభించింది. రూ. ఈ 41 కి.మీ. పొడవైన లైన్ కోసం 1,018 కోట్లు ఆమోదించింది కేబినెట్. దీంతో ముంబై నుండి ఢిల్లీ కారిడార్ సామర్థ్యం పెరుగుతుంది.

**రెండు మల్టీట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం**

రైల్వే లైన్ సామర్థ్యాన్ని పెంచే క్రమంలో, ప్రయాణీకులు, వస్తువుల రవాణాను సజావుగా, వేగంగా ఉండేలా భారతీయ రైల్వేలలో రెండు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులను ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించింది. రత్లాం-నాగ్దా 3వ, 4వ లైన్లు, వార్ధా-బల్హార్షా 4వ లైన్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ. 3,399 కోట్లు. ఇది 2029-30 నాటికి పూర్తవుతుంది. ఈ ప్రాజెక్టులు - గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ఫర్ మల్టీ-మోడల్ కనెక్టివిటీ ఫలితంగా ఉన్నాయి. ఇది సమగ్ర ప్రణాళిక ద్వారా సాధ్యమైంది. ప్రజలు, వస్తువులు, సేవల రవాణాకు సజావుగా కనెక్టివిటీని అందిస్తుంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని నాలుగు జిల్లాలను కవర్ చేసే ఈ రెండు ప్రాజెక్టులు భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్‌ను దాదాపు 176 కి.మీ.ల మేర విస్తరిస్తాయి. ప్రతిపాదిత మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్ట్ కనెక్టివిటీని పెంచుతుంది. 784 గ్రామాలు, వీటి జనాభా దాదాపు 19.74 లక్షలు.




## దాడి చేసిన మహిళా టూరిస్టులు

### - పల్నాడు జిల్లాలో చేటుచేసుకున్న ఘటన

**టి మీడియా, మే 28,కొండవీడు :** మత్తు పదార్థాలు తీసుకున్న మహిళా టూరిస్టులు అటవీ శాఖ పొరుగు సేవల సిబ్బందిని, గ్రామస్థులను అసభ్య పదజాలంతో దూషిస్తూ కర్రతో దాడి చేసిన ఘటన పల్నాడు జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండవీడు పర్యటనలో భాగంగా గుంటూరుకు చెందిన ఓ మహిళ, ఆమె కుమార్తె, మేనల్లుడు, డ్రైవర్ సోమవారం ఘాట్‌రోడ్డు చెక్‌పోస్టు వద్దకు కారులో చేరుకున్నారు.సాయంత్రం 6 కావటంతో నిబంధనల ప్రకారం కొండపైకి వెళ్లటానికి లేదని చెక్‌పోస్టు సిబ్బంది మణి, ఫైరోజ్ వారికి చెప్పారు. అయినా కూడా వినకుండా తాము జనసేన ముఖ్య నేతలమంటూ చెక్‌పోస్టు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. వారిని బెదిరించి, అనంతరం టిక్కెట్ తీసుకుని కొండపైకి వెళ్లారు.అంతటితో ఆగకుండా అటవీ శాఖ సిబ్బంది వద్దని చెప్తున్నా వినకుండా మూసి ఉన్న పిల్లల ఉద్యానంలోకి వెళ్లారు. అనంతరం అటవీ శాఖ పొరుగు సేవల సిబ్బంది గోపి, ప్రతాప్, మల్లిసాయి, అచ్చారావు, ఫారూక్‌తో వాగ్వాదానికి దిగి, వారిని దుర్భాషలాడుతూ కర్రతో దాడి చేసి గాయపరిచారు. అనంతరం తిరుగు ప్రయాణంలో చెక్‌పోస్టు వద్ద ప్రశ్నించిన సిబ్బందిపైనా విచక్షణారహితంగా కర్రతో దాడి చేశారు. అనంతరం వారు కొండ దిగిన సమయంలో, ఈ ఘటనపై కొత్తపాలెంలో గ్రామస్థులు వారి వాహనాన్ని అడ్డగించారు. వారి కళ్లల్లో పెప్పర్ స్ప్రేకొట్టిఆవెంటనేకారులోకూర్చున్నారు.తీవ్రంగా ఆగ్రహించిన గ్రామస్థులు కారుపై రాళ్ల దాడి చేయడంతో అక్కడ నుంచి పరారయ్యారు. ఈ విషయమై చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బనాయుడు, యడ్లపాడు ఎస్సై శివరామకృష్ణ మంగళవారం కొండవీడును సందర్శించారు. ఘటనపై అటవీ శాఖ అధికారులు, పొరుగు సేవల సిబ్బందిని, పర్యాటకులను, అదేవిధంగా కొత్తపాలెం గ్రామస్థులను విచారించారు. ఈ సందర్భంగా గ్రామీణ సీఐ మాట్లాడారు. ఘటనకు సంబంధించి పోలీసులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చిన మహిళ తర్వాత అందుబాటులోకి రాలేదని చెప్పారు. ఈ ఘటనపై అటవీ శాఖ సిబ్బంది ఫిర్యాదు మేరకు విచారణ చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని అన్నారు.

## రాజన్న ఆలయం మూసివేస్తారని ప్రచారం

. పోలీసులకు ఫిర్యాదు చేసిన ఈవో



**టి మీడియా, మే 28,వేములవాడ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని జూన్ 15 నుంచి విస్తరణ పేరుతో మూసివేయనున్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని దేవస్థానం ఈవో వినోద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థానం పేరుతో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ప్రకటనలో ఏమాత్రం నిజం లేదన్నారు. ఆలయంలో జరిగే ఆర్జిత సేవలన్నింటినీ నిలివేయబోతున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. భక్తులెవరూ అలాంటి వార్తలను నమ్మొద్దని కోరారు. ఫేక్ వార్తలను ఎవరూ షేర్ చేయొద్దని ఈవో కోరారు. ఈ విషయంలో వేములవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పుడు ప్రకటనలతో తప్పుదారి పట్టిస్తున్నారని.. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఈవో గురువారం ఫిర్యాదు చేశారు.